# జోరుగా..హుషారుగా!

వాకాటి పాండు రంగారావు

"మనుషులన్న వాళ్ళకు కాస్త వినోదం విశ్రాంతి అవసరం-" అంది వినయలక్ష్మి.

"మరే...." పైపులోకి పొగాకు దట్టిస్తూ ఎం. ఎం. రావన్నది. అంగీకార సూచకమా. హేళన పూర్వకమా, అని తెలియక ఆయనకేసి ఓరగా చూసింది వినయలక్ష్మి.

"అంటే ఏమిటి మీ ఉద్దేశం? మేము మనుషులం కామనా?"

"చూడు వినయా. మేము అన్నది మామూలుగా బహువచనం, రాజులు వాళ్లు ఏకవచనానికి మారుగా వాడుతుంటారు. ఇంతకూ నువ్వు...." అని లాజికల్‌గా దాడి చేస్తుండగా వాళ్ళావిడ- "మీరు తెలుగు పార్ట్ మూడుసార్లు కట్టి బి. ఏ. లాగించారు కదా- ఆ డిగ్రీ ఏం వచనంటా?" అని సైడ్- అటాక్ ఇచ్చింది.

ఉబ్బిన దవడలు బులబులా కొడుతుండగా, వచ్చిన ఉక్రోషమంతా బయటకు చూపలేనని తెలిసి పైపులో పొగాకునంతా మళ్లా క్రిందకు కొట్టారు ఎం.ఎం. రావ్. ఇటూ, ఆటూ చూశారు. పిల్లలు ఈ కామెంటు విన్నట్లులేరు. "లక్ష్మి. నేను బి.ఏ. మూడుపార్లుకట్టిందే నిజమే. రెండో సారే పాసయ్యాను. ఇది జాగ్రత్తగా రాసి కంఠతా పట్టు, అంతేకాని నా ఎకడమిక్. రికార్డ్ అంతా ఇలా తలక్రిందులు చేసి, నా ప్రెస్టేజిని దైకే పారం పాలల్లా డైల్యూట్ చేయకు... ఓకే!...." అని 'గరిష్టంచి' పళ్లు పట్టి పైపును నోట్లో పెట్టుకున్నారు.

అంటే ఆ విషయం మీద ఆయన ఇంకా మాట్లాడారు అని తెలుసు. రావుగారితో 32 ఏళ్ళ కాపురంచేసిన వినయలక్ష్మికి. అంతే కాక ఒసారి డైరెక్టుగా విషయంలోకి వచ్చేంది

"మనం ఏదన్నా సినిమాకు వెళ్లాలండీ....? అంది. పాలకపార్టీ సభ్యుడే ప్రైవేటుబిల్లు ప్రవేశ పెడుతున్న ధోరణిలో, ప్రతిపక్షం కళకళ పడుతూందని తెలిసిన ఎం. ఎం. రావు ఇందిరా గాంధీలా సైలెంటయి పోయారు.

"సినిమా అన్న మూడక్షరాలు తారక మంత్రంలా చెవుల సోకిన అరుణజ్యోతి (16 వసంతాలు. ఇంటర్ ఆర్ట్స్ మొదటేడు) ఛెంగున గెంతుకొచ్చింది. నిముషంలో సీనంతటినీ ఔపోసన పట్టేసింది.. "పైపు ఇవ్వండి నాన్నగారూ. నేను కడుక్కొచ్చి ఇస్తాను.... అగ్గిపెట్టె దగ్గరుందా? తేవాలా?"

"వద్దమ్మా.... నేను కడిగేశాను. అగ్గిపెట్టె వుంది". రావుగారు ప్రహ్లాదుని చూసిన నారసింహుడిలా చందనం ముద్ద అయిపోవడం గమనించిన వినయలక్ష్మి- అస్సలు ఈ కాలం పిల్లలమ్మో. ఎంతటి కార్య సాధకులు- అని కూతురిని మనసులో మెచ్చుకుంది.

"నాన్నా...... సింహాచలం, వెళ్దాం నాన్నా." గోముగా కూతురడిగినదానికి ఆయన.... ఏదన్నా మొక్కుకున్నావమ్మా?" అని అడిగారు.

"కాదు నాన్నా.... మా కాలేజీపక్కన కట్టారు 'సింహాచలం' 'భద్రాచలం' అని ట్విన్ థియేటర్స్.... అందులో ఎప్పుడూ మంచి మూవీసుంటాయి. 'సింహాచలం'లో ఇప్పుడు 'సూపర్మేనుంది' నాన్నా.... వెళ్దామా?" ఆయన జవాబు చెప్పేలోగా తెరలో కలకలం బయలుదేరింది.

"నాన్నగారూ. మనందరం కలిసి సినిమా వెళ్ళి-"

"-చాలాకాలమయినది. అందువలన పదం—"

"-ఒకే కుటుంబం అన్న ఫీలింగే పోయేయి-"

"-పోతూంది కనుక వెంటనే మనం-"

"అందరం-"

"కలిసి ఒక"-

"చిక్కటి ఫిల్ముకు-"

"వెళ్ళితీరాలి" అని చెరిసగం వాక్యం చెప్పిన జంటకవుల్లా మంచి అవగాహనతో, సైన్మాయిక స్పృహలో పలుకుతూ వచ్చి కిటికీలో ఒకరు, నాన్నగారి దగ్గర ఒకరూ కూర్చున్న వారు- ప్రథమ పుత్రుడు సుందరరావ్ (ఇంజనీరింగ్ ఆఖరిఏడు), ద్వితీయ మరియు ఆఖరి పుత్రుడు (బి. కాం. రెండోఏడు) కిశోర్.

పైపు వెలిగించారు. ఎం. ఎం. గారు. భారీకాయం కావడం మూలాన్న ఆఫీసులో ఆయన్ని '70 ఎం.ఎం.' కూడా రిఫర్ చేస్తుంటారు. అది ఆయన నవ్వి- "అసలిండియాలో మొదటి 70 ఎంఎం వెండితెర నారేపేనర్రా" అని నవ్వేస్తుంటారు. ఆ శరీరం వెడనిటు అటు తిప్పి అసెంబ్లీని ఉద్దేశించారు.

"పోవండీ.... మనింటి దగ్గరే టాకీసులో 'సహస్రశిరచ్ఛేద అపూర్వ చింతామణి' ఆడుతుంది.... పోదాము" అన్న వినయలక్ష్మి సూచనకు.

"ఛీ! ఛీ!"

"బాబోయ్."

"వాట్ వేస్ట్.-" అతని వరుసగా ముగ్గురు పిల్లల వ్యాఖ్యలు.

పకపక నవ్వారు రావు.

"ఏమిటా నవ్వు.... బియ్యే తెలుగులో ఫస్ట్‌క్లాస్ వచ్చిన వాడిలా-"

"ఊ....లక్ష్మి.... సభవారు చర్చిస్తున్న అంశం సినిమా.... అంతేకాని మీ అన్నయ్య ఫెయిలయిన డిగ్రీ కాదు."

"హమ్యోరావ్! మా అన్న అసలు కాలేజీకే వెళ్ళ-"



"అమ్మా ప్లీజ్." రఘు అప్పీల్-

"నాన్నారూ-........ ఇద్దరూ కలిసి సినిమా విషయం మాట వేస్తున్నారు." సుందరం హెచ్చరిక.

"నాన్నగారు ఇంటర్వెల్‌లో రెండేసి కోన్ ఐస్‌క్రీములు కొని పెడతారట-" జ్యోతి సూచన.

"అవలయిస్‌క్రీమ్ ఒంటికి పడదమ్మాయి. రెండు తింటే జ్వరం రావడం ఖాయం." అప్పుడే ఆ హల్లో వచ్చిన ఆ ఇంటి ఆది స్త్రీ, పురాణ మహిళ, ఎం ఎం రావుగారి తల్లి సర్వాయమ్మ నిర్ధారణగా చెప్పింది.

"బొన్నాన్నా: అందుకనే ఐస్‌క్రీములు వద్దు....సినిమా అయ్యాక రాజ్‌దూత్‌లో భోజనం...." సుందరం ప్రత్యామ్నాయం.

"అబ్బబ్బ.. మెయిన్ టాపిక్‌కు సినిమా. అది తేలకుండా అత్యల్ప విషయాలమీద కొట్టుకుంటారేమిటి నాయకుల్లా!" రఘుకి శోభాడి పత్రికా సంపాదకీయలాటి వినుగు.

"అవును అది ముందు తేల్చాలి" అంది వినయలక్ష్మి.

"అమితాబ్బచ్చన్ సినిమాచూసి ఎన్నాళ్ళయిందో-" సుందరం నొచ్చుకుంటుండగా- 'ట్రావోల్టా మూవీ రావడమేలేదు' అని జ్యోతి కొరతపడిం. "ధర్మేంద్ర- వేసిన 'షాలిమార్'కు వెళ్దాం నాన్నా-" రఘు ముచ్చట పడ్డాడు.

- "ధర్మేంద్ర అంటే ఆ జయమాలిని సెకెండ్ వైఫ్‌గా చేసుకున్నాడు వాడేనా?" అని కౌతుకంగా అడిగిన ఎం ఎం రావుగారి 'అన్నాన్నానికి' పిల్లలందరు అవమానం, ఆశ్చర్యం, ఆగ్రహం పడిపోయారు...."ఏమిటి నాన్నా....నువ్వు.... ధర్మేంద్ర పెళ్ళాడింది హేమమాలినిని. వాళ్ళకే అమ్మాయికూడా పుట్టింది. ఆ అమ్మాయి పుట్టినప్పుడు తప్పు 62 గ్రాములుంది ...." అంటూ ఏకరవుపెట్టింది జ్యోతి.

"మాతల్లే....ఇంటర్ రెండో ఏట సినిమా పేపరొకటి పెడ్తే ఆలిండియా రేంక్ ఖాయం నీకు-" అన్నాడు రఘు.

"నా గది గోడలనిండా రేఖ. జీనత్ అమన్‌ల బొమ్మలు అతికించి వున్నాయి. అదేం పరిషటా—?

"ష్! నాన్నారూ! ఏరేం మాట్లాడటం లేదు-" అన్నాడు సుందరం....

"ఒరేయ్ అబ్బీ! 'భక్తతుకారాం' వస్తే చూపించరా-" అంది ఎం ఎం రావుగారి అమ్మ.

"అలాగేనమ్మా.... వచ్చినప్పుడు తీసుకువెళ్దాం-" అని చాతక పక్షులకేసి తిరిగి గొంతు సవరించుకున్నారు. తృప్తిగా ఒకసారి పొగపీల్చి వదిలారు.

తహతహలాడి పోతున్నారు శ్రోతలు.

"మనందరం కలిసి ఒక సినిమాకు వెళ్ళాలి. ఔనా?"

"ఔను ఔను...." అని సభలో కేకలు.

"ఓకే ఓకే....వెళ్దాం. ట్రావోల్టా, ఎస్ వరలక్ష్మి, అమితాబ్బచ్చన్, ధర్మేంద్ర, ఏ ఎన్నార్ కలిసి నటించిన చిత్రం ఏదీ లేదు గనుక మా అందరి అభిరుచుల హీరోలు,హీరోయిన్లుకలిసిన ఒక సినిమాను చూడలేము. అంచేత ఎడ్వర్డ్ బోనో చెప్పినట్లు కొంచెం 'లేటరల్ థింకింగ్' అవసరం- మా అమ్మకు 'భక్తీదం' కావాలి. జ్యోతికి అది నచ్చదు. దానికి ట్రవోల్టా కావాలి. సుందరానికి వాడు పడడు. సుందరానికి బ్రూస్‌లీ ఇష్టం కాని రఘుకు ధర్మేంద్ర చాల అవసరం. కాని అందరం కలిసి వెళ్ళగలిగిన సినిమాకు వెళ్ళాలి."

....నాన్నగారికి ఆఫీసులో ఎంతటి చిక్కు సమస్యనన్నా ఇట్టే విడదీయగల రన్న పేరెలా వచ్చిందో పిల్లల కర్థం అవుతోంది- "కొన్ని ప్రశ్నలకు ఔను, కాదు అని ఈ రెండు కోణాలనుంచి ఎంత చూచినా జవాబు దొరకదు కనుక. ఈ 'ఔను"కాదు' చట్రంనుండి బయటపడితే మనకు జవాబు దొరుకుతుంది. మీలో ప్రతి ఒకరు అభిమానించేవారు లేకపోయినా ఫరవాలేదు కాని ఆ బొత్తిగా ఇష్టంలేని జిడ్డు పీపా మొహం లేకుండా వుండాలి- ఔనా?"

తలలూగాయి.

"పేర్వెవరూ లేనిది, అందరూ సరికొత్తవారే నటించినవీ అయితే మీకెవరికీ అభ్యంతరం వుండకూడదు."

"అలాగే-"

"చాల బాగుందని, మంచి పాటలున్నాయని సమీక్షలు వచ్చిన 'శంకరాభరణం' సినిమాకు రేపు శనివారం ఆరుగంటలాటకు వెళ్దాం-" అని ముగించి సైపు దమ్ములు వరసపెట్టి గుప్పుగుప్పున లాగించారు.

రాజా మాత్రం క్రింద పిల్లలు, పాటలు బాగున్నాయనీ ఎదురింటి పార్వతమ్మగారు చెప్పారనీ వినయలక్ష్మి ఒప్పుకున్నారు.

రావుగారాఫీసునుండి ప్యూను వెంకయ్యను నాలుగ్గంటలకే పంపి రిజర్వేషన్ చేయించాలి.

అబ్బాయిలిద్దరూ కాలేజీలనుండి 'శ్రీరమణ' హాలుకే తిన్నగా వస్తారు.

జ్యోతి మధ్యాహ్నం కాలేజీనుండి ఇంటికి వస్తుంది. అదీ వాళ్ళమ్మా ఆటో రిక్షామీద థియేటర్‌కొస్తారు. రావుగారు ఆఫీసులో మంత్రి మీటింగు ముగించుకుని రావాలి.

అందరూ ఐదుంమ్ముప్పావుకు థియేటర్ ప్రాంగణంలో వుండి తీరాలి.

ఇదీ పథకం. అందరూ ఒప్పేసుకున్నారు.

"రేపు శనివారం దోశెలు పోస్తానని పప్పు నానబోస్తివి కదనే-" అంది రావుగారి అమ్మ.

"పోసే వెళ్తానులెండి" అంది కోడలు. రావుగారు సెజన్‌శాస్త్రి అవడం మూలాన ఈ మైల్డ్ కోల్డ్ వార్‌లో తటస్థంగా వుండిపోయారు.

ం ం ం

ఆఫీసుకు వెళ్ళగానే అసిస్టెంటు లేబర్ కమిషనర్‌గారి సమక్షంలో కార్మిక నాయకులతో చర్చలు జరపవలసిన కేసొకటి తగులుకుంది ఎమ్మెమ్ రావుకు. ఎం డిగారికి అసలు ఇలాంటివంటేనే ఎలర్జీ. పుట్టిన కసిబుద్ధప్పటినుంచి 'ఏ. ఎల్. సి దగ్గరకు వెళ్ళిపో, వెళ్ళిపో'-అని ఎమ్మెమ్‌ను తరిమికొట్టినంత పనిచేశాడు. అది ముగించి వెనక్కొచ్చేసరికి రెండయింది. ఇంత కాఫీనీళ్లు తాగి మధ్యాహ్నం మంత్రి మీటింగ్‌కు తయారవుతుండగాఫోనొచ్చింది ఎమ్మెమ్ రావుగారికి.

"ఏమండీ, వెంకయ్యను పంపారా?"

"ఎవరదీ.... వినయనా? ఏమిటి విశేషం....ఎప్పుడూ లేనిది ఈ ఫోనులవిందు?

"మీకు తెలుగు అలంకారాలు బాగా వచ్చునని అత్తగారు చెప్తుంది...."

"ఇదుగో వినయా, టెలిఫోన్‌లోకూడా నా తెలుగు మీద...."

"సరే సరే....వెంకయ్యను...."

"వెంకయ్యా: ఎవరు వెంకయ్యా?"

"ఇంకెవరంటే....మీ మెనత్త కొడుకు

ష్టేట్స్ లో డాక్టరుగావుంటూ చిన్న చొచ్చాడు?"

"అరె....చిన్నవాస్తే నాకు వెంటనే ఎవరు చెప్పలేదేం?-"

-"ఏమండోయ్-" వినయలక్ష్మి స్వరం సీరియస్‌గా మారింది." ఏ జోక్ కయినా హద్దుండాలి. మీ ఆఫీసుప్యూను వెంకయ్యను సినిమా టికెట్లకు పంపిస్తానన్నారు. ఇంకా పంపలేదా?-"

"షైగాడ్. ఇదుగో ఇప్పుడే పంపించేస్తాను. అని ఫోన్ పెట్టేసి కోర్టు దఫేదారులా" వెంకయ్యా, వెన్కయ్యా- వెన్కయ్యో." అని ముమ్మారు అరిచాడు. ఎమ్మెమ్ రావు.

రామనుజం, ఎల్‌డిసి. వచ్చాడు. "వెంకయ్య లేడు సార్-"

"పొద్దున చూచానే!"

"పొద్దున వచ్చాడు సార్. కాని ఇప్పుడెవరో వాళ్ళ బంధువులు పోయారని సగం రోజు సి.ఎల్. పెట్టి వెళ్ళాడు సార్!"

"చచ్చామురా దేవుడా!"- అని గడ్డం గీక్కున్నారు ఎమ్మెమ్. పై ముడి వరి చేసుకున్నారు. లేచి నిల్చుని బెల్టుతో సహా పంట్లాంని పైకి లాక్కున్నారు.

"చెప్పండి సార్, నేనేదయినా చేయ లంటే చెప్పండి-"

ఒక నిముషం ఆలోచించారు. విషయ మంతా రామానుజానికి చెప్పారు. అంత కన్నాను.... ఈ మాత్రం చేయలేకపోతే ఈ వెధవ శరీరం ఎందుకు. వగైరా 'కాకా' డైలాగులు చెప్పేసి చకచక నాల్గు గంటలకల్లా దస్తావేజులుకట్టేసి హుమ్మని సైకిలేసుకుని వెళ్ళిపోయాడు స్వామి కార్య తత్పరుడయిన రామానుజం.

మీటింగ్‌లోకు వెళ్ళబోతుండగా మళ్ళీ ఫోను వచ్చింది. "నాన్నా.... నేను కాలేజి నుండి నా ఫ్రెండ్ రంగనాయికితో తిన్నగా థియేటరుకే వస్తున్నాను. అంచేత ఇంకో టిక్కెట్టు ఎక్కువ కొనమనిచెప్పు. పబ్లిక్ కల్ బూత్ నుండి మాట్లాడు తున్నాను. ఇంకో అర్థరూపాయి కామకూడా లేదు. అంచేత నువ్వే ఫోన్ చేసి అమ్మను నా కోసం కాసుకోకుండా వచ్చేయమని చెప్పు-" అని చకచక పురమాయించేసి ఫోన్ పెట్టేసింది జ్యోతి.

'ఒకే' అనుకున్నారు ఎమ్మెమ్. కాని ఇప్పుడెలా రామానుజానికి అదనపు టిక్కట్టు సందేశం అందించడం?

గొంతులో వెలక్కాయ పడింది. ఈ లోగా మీటింగ్ మీటింగని పి. ఏ. ఊదరగొట్టేయడంతో అందులోకి వెళ్ళిపోయారు ఎమ్మెమ్.

మీటింగ్ అయ్యేసరికి ఐదూ అయింది. తనగదిలోకి అడుగు పెట్టిన మరునిముషం ఆ ఫోన్ పిలుపు అందుకున్నారు ఎమ్మెమ్.

రామానుజం!

"అయిదు టిక్కట్లు కొనడం కష్టం అయింది కాని సార్! కొనేశాను-" అన్నాడు,

"రామానుజం...." అని జ్యోతి ఫోన్ చేసిన కబురు చెప్పి- ఇంకో టిక్కట్టు కావాలి అన్నారు ఆయన. అసలు ఆవగింజంత అవకాశం కూడా లేదన్నాడు రామానుజం.

"అదేమిటయ్యా.... ఆ సంగీత ప్రధానమయిన సినిమాకు అంత రద్దీ ఏమిటి-"

"సంగీత భరితమా?-" అని ఆశ్చర్య పోయాడు రామానుజం.

"'శంకరాభరణం' సినిమాలో మంచి

With Best Compliments From :

Grams : Hotelpurna

Phone : 57914 (3 Lines)
57931 (8 Lines)

# HOTEL ANNAPURNA

NAMPALLY STATION ROAD HYDERABAD - 500 001.

పాటలున్నాయని అందరూ అంటున్నారు కదోయి?"

"శంకరాభరణమా?-" అని ఆశ్చర్య పడిపోయాడు రామానుజం.

ఎం. ఎం. రావుగారికి ఆలపెద్ద కారు మేఘంలాంటి డౌట్ వచ్చేసింది....!"

చూడు రామూ! నువ్వు కొన్న ఐదుటిక్కట్లు 'శ్రీరమణ' టాకీసులో ఆడుతున్న సినిమా పేమ?"

"జౌన్సార్?"

"అపుడు 'శంకరభరణమే' కదా ఆడు తుండి?"

"కాప్సార్: "ఆమె అయిదు. రాత్రులు-" అన్న మలయాళం డబ్బింగ్ సినిమా సార్!"

రామానుజం ఎదుట ఫుంటే భయంకర మైన హత్యాకాండ జరిగి పోయివుండును. కాని ఆ దయగల ప్రభువు కరుణామయు డవటం మూలాన్న ఆ పాపం జరగలేదు. వాటే ఇవ్వర్ద్! తను ఎం. ఎం. రావ్ ఒక పెద్ద మనిషి, జెంటిల్మన్. కుటుంబంతో బాటు 'ఆమె అయిదు రాత్రులు'కు వెళతా ననుకున్నాడు? మడ్డి ముండాకొడుకు.... వాడికి మూడింక్రిమెంట్లున్నా కొసేయా ల్సిందే....జోఫర్!

అయిదుంబావయింది.... తమ ఇంటి కని తానిందాక హడావిడిలో థియేటర్ పేరు మాత్రమే చెప్పేపంపడం పొరబాటు యిందనుకుని, వెంటనే 'శంకరాభరణం' ఎక్కడ ఆడుతోంది- అని అడిగాడు రావు.

"అది నిన్నటిదాక ఇక్కడే ఆడింది; ఇవాళనుంచి రామా టాకీసులోకిమారింది; ఆ థియేటర్ ఇక్కడినుండి అరకిలో మీటరే గనుక.... మీరేమి గాభరా పడకుండా రండి. అక్కడ బుకింగ్‌లో నా క్లాస్ మేటున్నాడు. ఇక్కడ ఇవి అమ్మేస్తాను-" అని ఫోన్ పెట్టేసిన రామానుజం మీద రావుగారికి బోలెడెంత జాలి కలిగింది.

"పాపం....ఇతగాడికి ఇంక్రిమెంట్లు కట్‌చేస్తే వచ్చే జన్మలో మళ్ళీ ప్రజా స్వామ్య దేశంలో పుట్టవలసివస్తుంది .... వద్దు వద్దు ఆ పని చేయకూడదు" - అను కుంటుండగా ఎం. డి. గారే తిన్నగా తన గదిలోకి వచ్చేశాడు. ఏవో మిని ట్సూ ఇవీ అవీ గత్తరచేసి ఆయన వెళ్ళేసరికి అయిదున్నరయిపోయింది.

ఆటోమీద 'శ్రీరామా' చేరేసరికి ఆరయింది. పది రూపాల నోటిస్తే చిల్లర లేదని ఆటో వాడి పేచీ. కిళ్ళీకొట్టులో సిగ రెట్టు పెట్టె కొనుక్కొని, ఆటోవాడికి డబ్బిచ్చి రొప్పుతూ రోజుతూ హాలులో చేరేసరికి ఆరూ పది!

అక్కడ పలుగురైదుగురు తప్ప జనం లేరు. బుకింగ్ విండో దగ్గర 'హౌస్‌ఫుల్' బోర్డుంది. రామానుజం కాని పిల్లలు కాని వినయ కాని ఎవరూ లేరు.

అసలు ఇది శ్రీ రామా టాకీసేనా, - సందేహంవచ్చి బయటికి వెళ్ళి ఆ భవనం పైకి చూశారాయన, ఆహా! శ్రీరామాంకు అందులో ఆడుతున్న 'శంకరాభరణమే!

మరి ఏమయింది? అందరూ కలిసి శ్రీరమణకు వెళ్ళిపోయి వుండిపోయారా? మన రామానుజం మాటేమిటి? ఒకవేళ అందరూ వచ్చి సినిమా ప్రారంభం అవు తుందని లోపలికి వెళ్ళి పోయారేమో! అయితే కనీసం వినయ అయినా బయట


With best Compliments from

Ph NO. 41214
56121

# M/S. SUMAN SAVINGS & INVESTMENTS (P) LTD.,

**(Chit Fund Promoters)**
Regd Office at 5-4-36/1. IInd Floor
Jawaharlal Nehru Road. Abids
Opp : N T R Estate
HYDERABAD - 500 001

| | | | |
|---|---|---|---|
| 1 | Abids. Hyderabad | - | Phone NOs 41214 & 56121 |
| 2 | Bhongir Nalgonda Dt. | - | Phone NO 181 |
| 3. | Domalguda. Hyd | - | Phone NO 222780 |
| 4 | Chikkadapally. Hyd | - | Phone NO. 61216 |
| 5 | Malakpet. Hyd | - | Phone NO. 58166 |
| 6 | Ameerpet. Hyd | - | Phone NO |

పుంటోస్తూ?- బుర్ర వేడెక్కి పోయి. పిచ్చిమటలు పోస్తున్నాయి ఎమ్మెమ్ రావుకు.

ఒక కుర్రాడు వచ్చాడు.

"సార్! తమపేరు ఎం. ఎం రావు గారా?"

తల వూపారాయన.

"మీ అబ్బాయి రఘు నాచేతి కిచ్చి మీ కిమ్మ న్నాడు సార్....' అని ఇచ్చాడు.

"వాళ్ళంతా ఏరీ....?"

"వాళ్ళు ఎవరో నాకు తెలియదండీ. నేను మాట్నీ చూచి వెళ్తుంటే రఘు నాచేతి కిచ్చాడీటిక్కట్లు. వాడు న క్లాస్ మెట్.... వస్తాను సార్." అని అతడు వెళ్ళిపోయాడు.

తలుపు తోసుకుని, బరువైన తెర ముడతలను తొలగించుకున్ని లోపలికి అడుగు పెట్టారు. ఎమ్మెమ్‌రావు. కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. వెండి తెర మీద అక్షరాలు, ఏదో సంగీతం. సినిమ మొదలయినట్లుంది, అషరర్ టార్చి ఒక్కసారి వెల్గు, అటెటో చూపించి "ఆవరసలో ఆరు పదా" అని టార్చి ఆర్పేసి వెళ్ళిపోయాడు,

చీకటికి కొత్త సర్దుకుంటున్న కళ్ళు, ఒక్క క్షణం వెలిగి ఆరిన టార్చి వెలుగు వలన ఇంకా చీకట్లు కమ్ముతుండగా ఆవరసలోకి దూరి ఒకరి పాదం తొక్కి- "ఛీ బ్రూట్." అనిపించుకుని. ఇంకొకరి ఒళ్ళో కూర్చున్నంతపని చేసి ఉలిక్కిపడి, సినిమాకు ఆలస్యంగా వచ్చి అందరి ప్రాణాలు తీయడం ఎందుకో- అని ఒక అజ్ఞాతగృహిణి యొక్క ఉపదేశం అందుకుని, సిట్ డౌన్. సిట్ డౌన్. ప్లీ." అని ఇంకొకరి ఆజ్ఞ్యతం స్వీకరించి, సీట్లోకి వెళ్ళి కూర్చున్న ఎం.ఎం. రావు గారికి 4000 మాటక్కో పయగు పందెంలో జాతీయ రికార్డు నెల కొల్పినట్లుయింది.

కుడి ఎడమల చూశాడు. ఊహూ! తన వాళ్ళెవ్వరూ లేరు.

సినిమా మొదలయినట్లుంది. కాని ఆయన మనసంతా చిందరవందరగా వుంది హఠాత్తుగా ముందరి వరసలో కుడివైపుగా సుందంలా కన్పించాడు. పరికించి చూశాడు. ఔను. వాడే!

"సుందరం, సుందరం." రహస్యంగా అరిచాడు మీద....

"ష్-ష్" అన్నాడు ప్రేక్షకులు.

"సుందరమ్" ఆవాక్తి, సుందరంకు, తిరిగి చూశాడు.

"నాన్నా- వచ్చావా?" అని సుందరం అంటుండగానే

"ఇక్కడ ఈ తండ్రి కొడుకుల డైలాగులేమిటండీ- బయటకి వెళ్లి మాట్లాడు కోకా-." అని కపిరాదొద ప్రేక్షక మహాశయుడు.

ఆపని చేశారు తండ్రికొడుకులు,

వాళ్ళు ఆవరసలో వొకరిద్దరి పాదాలు తొక్కుకుంటూ, దీవెనలందుకుంటూ ఎం ఎం రావు బయటికి వస్తుంటే. "ఎవడయ్యా ఈయన.... ఇప్పుడిప్పుడే మారాడు. అప్పుడే మళ్లీ లేచి చంపుతున్నాడు-" అని వొకరంటే- "అతి మూత్ర వ్యాధి కాబోలు. కోప్పడకండి సార్." ఇంకొకడు జాలి వెళ్ళబుచ్చాడు.

ఇద్దరి పీకలూ కలిపి వొక్కసారిగా పిసకాలన్పించేంత బ్లడ్ ప్రెషర్ వచ్చేసిన రావు గారిలాగే బయట కొచ్చారు.

రాగానే మీద పడిపోయినంత పని

*With best compliments from :*

Phone : 64383

# National Paper Mart

SUPPLIERS OF ALL KIND OF PAPER & BOARDS

1 8-456/2, Chikkadpally, HYDERABAD-20.

చేశాడు. సుందరం- "బలేవాడివే నాన్నా? వెంకయ్య టిక్కెట్లు తీసివుంచుతానన్నావ్- వాడు కన్పించనే లేదే-"

"వెంకయ్యకు బదులు రామానుజాన్ని పంపించానే."

"రామానుజమూ లేదు, మ[illegible]చార్యులు లేదు. నేను రఘు అప్పటికప్పుడు కలిసి కొన్నాం నాల్గు టిక్కెట్లు."

"జ్యోతి-"

"అది దాని స్నేహితురాలితో వచ్చింది మారాదే వాళ్లిద్దరూ ఆడవాళ్ళ 'క్యూ'లో నిల్చొని తీసుకుని బాల్కనీకి వెళ్లిపోయారు నేను రఘు సినిమా ఆరంభం అయిపోతుంటే లోపలికి వెళ్లాం. [illegible]ముందు రఘు ఫ్రెండు దివాకర్ కనబడితే ఓపావు గంట చూచి. ఈలోగా మీరొస్తే మీకిమ్మని చెప్పి వెళ్లాం. వాడి చేతిలో ఆ రెండు టిక్కెట్లు—?"

"రెండు టిక్కెట్లా?"

"అవును నాన్నా. నీకు అమ్మకు కలిపి రెండు టిక్కెట్లు వుంచాము."

తలగ్గిరువ తిరిగిపోతుందనుకుని, చొక్కా జేబులోంచి సగం చింపిన ముక్కలు తీసి చూశారు. నిజమే, రెండు వున్నాయి. ఇందాక హడావిడిలో వొకటి అనుకుని ఆచీకటిలో రెండూ ఇస్తే వాడు ఆ రెండు చింపేసి వట్టున్నాడు.

"అయితే మరి అమ్మేది?"

"అదేమిటి నాన్నా! జ్యోతి సినిమాకు చేపించిదట కదా. అంచేత అమ్మ పోటంరిగా ఇంత దూరం రాలేదేమో అని నువ్వింటికి వెళ్లి వుంటావు. ఇద్దరు కలిసి వస్తారేమో, అందుకే ఆలస్యం అయిదేమో నని మేము అనుకున్నాం. మరి అమ్మ తీసుకు రాలేదు?"

ఉరుము, పిడుగు, తుఫాను, నాగుపాము, అటంబాంబు, ఎలుగుబంటు— అన్నీ వొక్కసారిగా ఆవిష్కరించి వాడి చేస్తే ఎలా వుంటుంది? అలా వుంది ఎమ్మెమ్ పరిస్థితి.

"అవును.... జ్యోతి చెప్పింది. కాని తానింటికి ఫోన్ చేయలేదు. [illegible]య ఇంటి దగ్గరే వుంది. పోయిదేమో.... హన్నా.... ఇవాళ తన తెలుగు బి.ఏ. మీద పెద్ద ప్రైవేటు క్లాసు తర్వాత.. 'రాతన్ మానవ పరిణామవృద్ధిలో మహారణ్యంబుల దాగినవన్' అన్న సూక్తితో వైరాగ్యం పొందిన ఎమ్మెమ్‌కు- "ఓ.కే. నువ్వు, రఘు, జ్యోతి, జాగ్రత్తగా ఇంటికి వచ్చేయండి... గో.ఇన్-" అని చెప్పారు.

సుందరం లోపలికి వెళ్ళాడు.

ఎమ్మెమ్ నెమ్మదిగా విషాదంగా, అడుగులు వేసుకుంటూ గేటువైపు వెళ్తుండగా థియేటర్లో నుండో పక్కన కొట్టులో నుంచో— "సామజవరగమనా." అన్న పాట మొదలయింది.

ఆటోలో ఇంటికి వెళ్లేసరికి వినయలక్ష్మి లేదు.

"అదేవిట్రా అబ్బాయి. కోడలు సినిమా చూస్తానంటే ఇట్టా చేశావు?" అంది వాళ్ళమ్మ.

కొప్పదే ఓపిక కూడా హరించిపోయిన ఎమ్మెమ్— "ఇంతకు ఏదీ ఆ ఇల్లాలు?"

"అమ్మాయి ఇంటికి వస్తానని రాలేదట అంచేత అది కొత్త కాలేజి దగ్గర వుండి పోయిదేమోనని దాని కోసం కోడలు బయలుదేరి వెళ్లి గంటయింది. అక్కడి నుండి ఇద్దరూ కలిసి సినిమాకు వెళ్లారో ఏమో-" అందావిడ చాల తాపీగా.

దర్శకుడు, కవి అయిన సాదరు దామోదరరావు రాసే హెవీ డైలాగుల్లాంటివి మనసులో మెదలాయి కాని అవేమీ పలక్కుండానే వీధిలోకి వెళ్లబోయాడు ఎమ్మెమ్.

"ఆ కోడలు దోశెలు పోసి వుంచింది? రెండు తిని వెళ్లరా నా-" అని ఆమె అంటుంటే ఎమ్మెమ్‌కు కళ్ళ నీళ్లొచ్చినంత పనయింది. పళ్ల గట్టిగా కొరుకుదామనుకున్నాడు గాని. అమ్మో ఆరు వందల రూపాయలు పెట్టి కట్టించుకుని రెండు నెలలయినా కాలేదు. అని గుర్తుకొచ్చి ఆ పని మానేశాడు.

వీధిలోకి అడుగు పెడుతుండగా ఫోన్ మోగింది. ఆదుర్దాగా పరుగెత్తుకొచ్చి అందుకున్నాడు.

"సార్. ఏం. ఏం. రావుగారేనా?.... మేము బంగారంపేట పోలీసు స్టేషన్ నుంచి మాట్లాడుతున్నాం సార్...."

"ఎస్. ఎస్. [illegible]యండీ?"

"ఇందాక 'శ్రీ[illegible]' థియేటరు దగ్గర సినిమా టిక్కెట్లు బ్లాక్‌లో అమ్ముతుంటే మా వాళ్లు వొకతన్ని పట్టుకున్నారు సార్. పేరు.... రామాంజనంట.... ఇక్కడ లాకప్‌లో వున్నాడండీ.... మీ పేరు చెబుతున్నాడండి...."

"మైగాడ్..... నేనక్కడికి ఐదు నిముషాల్లో వస్తున్నా—" అని ఫోన్ పడేసి వీధిలోకి పరుగెత్తాడు. ఎమ్మెమ్ రావుగారు.

"ఎవరో బతుకంతా చిందర వందరా—" అని టీ కొట్టులో రికార్డు వికృతంగా అరుస్తోంది. ★

